GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

T MEDIA

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 6 | సంచిక : 232 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | సోమవారం 08-04-2024 | పేజీలు :4






# నయీం కేసును రీఓపెన్..?

- 40కి పైగా హత్యలు, లెక్కలేనన్ని సెటిల్మెంట్లు
- సొమ్మంతా ఎవరి చేతికి వెళ్లింది
- ఆస్తులన్నీ ఏమయ్యాయి..?

**టి మీడియా. ఏప్రిల్ 7,హైదరాబాద్:**

అప్పుడెప్పుడో 2016లో ఎన్‌కౌంటర్ అయిన నయీం పేరు.. ఇప్పుడు తెలంగాణ పాలిటిక్స్‌లో రీసౌండ్ ఇస్తోంది. నయీం కేసును రీఓపెన్ చేయాలంటూ నేతలు డిమాండ్ చేయడం హాట్ టాపిక్‌గా మారింది. అసలు సడెన్‌గా తెలంగాణ పాలిటిక్స్‌లోకి నయీం పేరు ఎందుకొచ్చింది..? బీజేపీతో పాటు అధికార కాంగ్రెస్ కూడా నయీం కేసు రీ-ఓపెన్‌కి పట్టుబట్టడానికి కారణాలేంటి..? అసలింతకీ నయీం డైరీలో ఏముంది..? 40కి పైగా హత్యలు, బెదిరింపు కేసులతో పాటు లెక్కలేనన్ని సెటిల్మెంట్లు, వందల కోట్ల ఆస్తులు. తెలుగు రాష్ట్రాల్లో మోస్ట్ వాటెండ్ క్రిమినల్‌గా మారి, 2016లో ఎన్‌కౌంటర్ అయిన నయీంకు సంబంధించిన కేసు ప్రస్తుతం తెలంగాణ పాలిటిక్స్‌లో హీట్ పెంచుతోంది. నయీం కేసును రీఓపెన్ చేయాలంటూ వివిధ పార్టీల నేతలు పట్టుబట్టటం చర్చనీయాంశంగా మారింది.ఇక ఎన్‌కౌంటర్ తర్వాత నయీం డైరీలో ఏం దొరికిందన్న అంశంపై పట్టుబడుతున్నారు నేతలు. అయితే అప్పట్లో నయీంకి కేవలం ఒక్క హైదరాబాద్‌లోనే 20 ఇళ్ళు ఉన్నట్లు సిట్ అధికారులు గుర్తించారు. నయీం వాటిని డెన్లుగా వాడుకుని భూదందాలు, సెటిల్‌మెంట్లు చేసినట్లు సిట్ తెలిపింది. నయీంకు హైదరాబాద్‌లోనే కాదు, గోవా, బెంగళూరు వంటి ప్రాంతాల్లో కూడా ఇళ్లు ఉన్నాయని అధికారులు గుర్తించారు. 1993 నుంచి 2016 వరకు నయీం నేరాలు చేయడంలో రెచ్చిపోయాడని, వందల కొద్ది సెటిమెంట్లు, భూదందాలు, హత్యలకు పాల్పడినట్లు తేల్చారు. బ్యాంకుల్లో కాకుండా డబ్బును తన దగ్గరే పెట్టుకునేవాడని, కొందరు ప్రజాప్రతినిధులు, పోలీసు అధికారులు నయీంతో చేతులు కలిపారన్న వాదనలూ ఉన్నాయి.అయితే ఇప్పుడు ఇవే విషయాలు గుర్తు చేస్తున్నారు వివిధ పార్టీల నేతలు. గత ప్రభుత్వం నయీం కేసును నీరుగార్చిందని ఆరోపణలు గుప్పిస్తున్నారు. అసలు నయీం అక్రమ సొమ్మంతా ఎవరి చేతికి వెళ్లింది..? భూదందాలతో వెనకేసుకున్న ఆస్తులన్నీ ఏమయ్యాయి..? నయీంతో చేతులు కలిసిన ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు ఎవరు..? ఇలాంటి విషయాలన్ని బయటకు తెలియాలి. నిందితులను పట్టుకోవాలంటూ పట్టుబడుతున్నారు అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీజేపీ పార్టీ నేతలు.ఇటు నయీం కేసుపై సంచలన వ్యాఖ్యలు చేశారు బీజేపీ ఎంపీ బండి సంజయ్ కుమార్. నయీం ఆస్తులు చాలా వరకు బీఆర్ఎస్ ముఖ్య నేతల చేతుల్లోనే ఉన్నాయని సంచలన ఆరోపణలు చేశారు. నయీం ఆస్తులను కొందరు నేతలు నొక్కేశారని గతంలో ఆరోపించిన కాంగ్రెస్, అధికారంలోకి వచ్చాక కేసును ఎందుకు రీఓపెన్ చెయ్యట్లేదంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మొన్నటికి మొన్న అధికార పార్టీ నేత వీహెచ్ సైతం ఇలాంటి వ్యాఖ్యలే చేశారు. నయీం కేసును బీఆర్ఎస్ ప్రభుత్వం నీరుగార్చిందని ఆరోపించారు. ఇప్పుడు కేసును మళ్లీ రీఓపెన్ చేసి ఎవరి పాత్ర ఏంటనేది తేల్చాలన్నారు వీహెచ్.

# కరువు చుట్టే రాజకీయం..



**దూకుడు పెంచిన ప్రతిపక్షాలు..**
**ధీటుగా అధికార పార్టీ ఎదురుదాడి!**

**టి మీడియా. ఏప్రిల్ 7,హైదరాబాద్:**

ఇప్పుడు పార్లమెంటు ఎన్నికల వేళా కరువు చుట్టే రాజకియం తిరుగుతుంది. బీఆర్ఎస్ అధినేత పోలంబాట పేరుతో రైతుల దగ్గరికి వెళ్తున్నారు. భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్ రైతు దీక్ష పేరుతో అందోళన నిర్వహించారు. బీఆర్ఎస్ రైతు దీక్ష పేరుతో అన్ని నియోజక వర్గాలలో నిరసన కార్యక్రమాలు చేబట్టింది. అయితే ఎన్నికల వేళా ప్రతిపక్షాలు ఇలాంటి డ్రామాలు చేస్తున్నాయని అధికార పార్టీ ఎదురు దాడికి దిగుతోంది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఓవైపు తీవ్రమైన ఎండలు, మరోవైపు అదే స్థాయిలో రాజకీయ వేడి సెగలు పుట్టిస్తోంది. పార్లమెంటు ఎన్నికలు దగ్గర పడిన కొద్ది ప్రతిపక్షాలు కరువు గురించే మాట్లాడుతున్నాయి. అయితే పకృతి కారణంగానే కరువు ఏర్పడినదని ధీటైనా సమాధానం ఇస్తోంది కాంగ్రెస్. బీఆర్ఎస్ అధినేత మాజీ సీఎం కేసీఆర్ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో సుడిగాలి పర్యటన నిర్వహించారు. సాగునీరు లేక ఎండిపోయిన పంట పొలాలని పరిశీలించారు. రైతులను ఓదార్చారు. ప్రతిచోట కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపైనా విమర్శలు చేశారు కేసీఆర్.ఇక బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ ఎంపీ కార్యాలయంలో రైతు దీక్ష చేబట్టారు. గత ప్రభుత్వం బీఆర్ఎస్ పైనా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పైనా విమర్శలు చేశారు. కేసీఆర్ కారణంగానే రైతులు ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ కూడా రైతులకి ఇచ్చిన హామీలని అమలు చేయడం లేదని ఆరోపణలు చేశారు. ఈ ఇద్దరు నేతలు కాంగ్రెస్ తీరుపైనా విమర్శలు చేస్తూ రైతుల దగ్గరకి వెళ్తున్నారు. ఇక సిరిసిల్లలో కేసీఆర్ గంటపాటు మీడియా సమావేశం నిర్వహించారు. మూడు నెలల కాంగ్రెస్ పాలనపైనా నిప్పులు చెరిగారు. త్రాగు, సాగు నీటి సమస్యలను పరిష్కరించడంలో చిత్తశుద్ధి కరువైందని విమర్శలు చేశారు. గంట మీడియా సమావేశంలో త్రాగు, సాగునీరు సమస్యలను ప్రస్తావించారు. రైతాంగం కష్టాలను గుర్తు చేశారు. ఈ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌కు గుణపాఠం చెబుతారని అయన అన్నారు.ఈ నేపథ్యంలోనే బీజేపీ, బీఅర్ఎస్ కరువును రాజకీయం చేస్తున్నాయని మండిపడుతున్నారు కాంగ్రెస్ నేతలు. ప్రకృతి ఓ వైపు, గత బీఆర్ఎస్ ప్రభుత్వ తీరుతోనే రాష్ట్రంలో కరవు కారణంగా సాగునీటి సమస్యలు ఎర్పడినట్లు గుర్తు చేస్తున్నారు. అయితే సాధ్యమైనంత వరకు సాగునీటిని అందించి పంట పొలాలని కాపాడుతున్నామని ఎదురుదాడికి దిగుతున్నారు కాంగ్రెస్ నేతలు. కేసీఅర్ ప్రసంగం అంతా పచ్చి అబద్దాలని, ప్రజలని మోసం చేసే విధంగా ఉన్నాయని విమర్శలు గుప్పిస్తున్నారు. హైదరాబాద్‌లో మీడియా సమావేశం పెట్టిన మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ ప్రతిపక్షాల తీరుపై విరుచుకుపడ్డారు. లోక్‌సభ ఎన్నికలని దృష్టిలో పెడ్టుకొనే ఇలాంటి నాటకాలు ఆడుతున్నారని ఫైర్ అయ్యారు. మొత్తానికి పార్లమెంటు ఎన్నికల ముందు కరువు అంశమే ప్రధాన ప్రచార అస్త్రంగా మారింది. ఈ మూడు పార్టీలు విమర్శలు, ప్రతి విమర్శలతో సమ్మర్‌లో మరింత హీట్ పెంచారు.

# శభాష్ మధు..

**భారీ జన సమీకరణ చేశావు**

- సీఎం రేవంత్ కితాబు..

**టి మీడియా. ఏప్రిల్ 7,హైదరాబాద్:**

తుక్కుగూడ జనజాతర సభ విజయవంతం అయ్యిందని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. మెదక్ పార్లమెంట్ తరపున భారీగా జన సమీకరణ చేసి సభను సక్సెస్ చేశారని నీలం మధును సీఎం రేవంత్ అభినందించారు. సభ సూపర్ సక్సెస్ అయిన సందర్భంగా.. ఆదివారం మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, జిల్లా ఇంచార్జ్ మంత్రి కొండా సురేఖను మర్యాదపూర్వకంగా కలిశారు.సభ విజయవంతానికి కలిసి



పనిచేసిన నీలం మధును ముఖ్యమంత్రి రేవంత్ అభినందించారు. ఇదే స్ఫూర్తితో రాబోయే ఎన్నికల్లోనూ ప్రజలలోకి వెళ్లాలని సూచించారు. అందరిని కలుపుకుని ఐక్యంగా ముందుకెళ్లి మెదక్ పార్లమెంట్‌లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని సీఎం రేవంత్ పిలుపునిచ్చారు.




## పంతం నెగ్గిన మంత్రి...

# కాంగ్రెస్ క్లీన్ స్వీప్

**-బీఆర్ఎస్‌లో తగ్గిన జోష్**



**టి మీడియా. ఏప్రిల్ 7,ఖమ్మం:** జిల్లాలో కాంగ్రెస్ క్లీన్ స్వీప్ చేసింది. బిఆర్ఎస్ ఏకైక ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. గత ఎన్నికల్లో 10 కి కాంగ్రెస్ 8, సీపీఐ 1, బి ఆర్ ఎస్ 1 గెలుచుకున్నాయి. గత కొద్దిరోజులుగా కాంగ్రెస్‌కి దగ్గరగా ఉంటున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే తెల్లం కాంగ్రెస్ గూటికి చేయడంతో ఖమ్మం జిల్లాలో ఆ పార్టీకి ప్రాతినిధ్యం లేకుండా పోయింది. ఎన్నికల ముందు ఒక్క బిఆర్ఎస్ లీడర్?ను అసెంబ్లీ గేట్ తాకనీయనని మంత్రి పొంగులేటి చేసిన శపథం నేర వేరింది. ఓటమి తర్వాత ముఖ్య నేతలు బయటకు రావడం లేదు. జిల్లాలో అసలు

మిగతా 3లో

## పార్టీ ఫిర్యాయింపులపై రాహుల్‌గాంధీ ఎన్నో మాట్లాడారు: కేటీఆర్

**టి మీడియా. ఏప్రిల్ 7,హైదరాబాద్:**

కాంగ్రెస్ పార్టీది ద్వంద్వనీతి అని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆక్షేపించారు. ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు కాంగ్రెస్‌లో చేరిన సందర్భంగా ఎక్స్ వేదికగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఒక పార్టీలో గెలిచిన ఎమ్మెల్యేలు, ఎంపీలు మరో పార్టీలోకి వెళితే వెంటనే అనర్హులు అయ్యేలా



చట్టసవరణ చేస్తామని లోక్‌సభ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న కాంగ్రెస్.. ఇవాళ సిగ్గు లేకుండా బీఆర్ఎస్ ఎమ్మెల్యేను చేర్చుకుందని విమర్శించారు. 'పార్టీ ఫిర్యాయింపులపై నిన్న రాహుల్‌గాంధీ ఎన్నో మాట్లాడారు. గెలిచే వరకు ఒక మాట, గెలిచాక ఇంకో మాట అన్నట్టుగా కాంగ్రెస్ వ్యవహరిస్తోంది' అని ఆక్షేపించారు.

# మూగబోయిన మగ్గాలు

- ప్రాణాలు కోల్పోతున్న నేతన్నలు

**టి మీడియా. ఏప్రిల్ 7,సిరిసిల్ల:**

చేనేత పరిశ్రమ.. ఆర్థిక సమస్యలతో కొట్టుమిట్టడుతుంది. నెల రోజుల వ్యవధిలో ఇద్దరు నేతన్నలు ఆత్మహత్య చేసుకున్నారు. ఇప్పుడు నేతన్న సమస్యలకు.. రాజకీయ రంగు పులుముకుంది. ఇప్పటికే అధికార పార్టీపై విపక్షాలు ఫైర్ అవుతున్నాయి. ఆందోళన కు సిద్ధమవుతున్నాయి. రాజన్న సిరిసిల్ల జిల్లాలో నేతన్నలు రోడ్డు ఎక్కుతున్నారు. తమకు ఉపాధి కల్పించాలని వేడుకుంటున్నారు. అయితే.. కొత్త ప్రభుత్వం బతుకమ్మ చీరల ఆర్డర్లు ఇస్తామని హామీ ఇచ్చినా.. ఇంతవరకు ఆదర్ల జాడే లేదు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 270 కోట్ల బకాయిలను ఇవ్వకుండా పెండింగ్ పెట్టడంతో దాంతో కొత్త పెట్టుబడులకు డబ్బులు లేని పరిస్థితి. దాని ఫలితంగా రూ.30 వేలకుపైగా మర మగ్గాలతో వస్త్ర ఉత్పత్తికి నేలవైన సిరిసిల్లలో మరమగ్గాలు మూగబోయాయి. వస్త్ర పరిశ్రమపైన ప్రత్యక్షంగా, పరోక్షంగా 20 వేల నేత కార్మికుల కుటుంబాలు ఆధారపడి జీవనోపాధి పొందుతున్నారు.

అన్నమో రామచంద్ర అంటూ రోడ్డున పడే పరిస్థితి వచ్చింది. మొన్నటి వరకు నేత కార్మికులు ఆందోళన బాటలు, రిలే నిరాహార దీక్షలు, వంటా వార్పు కార్యక్రమాలు చేసిన ప్రయోజనం లేకపోయింది. వస్త్ర వ్యాపార సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నేతన్నల మహా గర్జన సభకు



శంఖారావం పూరించారు. గత ప్రభుత్వం బతుకమ్మ చీరల పేరిట సిరిసిల్లాకు ఏటా రూ.320 కోట్లు వెచ్చించింది. అధికారిక లెక్కల ప్రకారం 2020 నుంచి 2023 వరకు సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు టేస్కో ద్వారా గత ప్రభుత్వం రూ.265 కోట్ల బకాయి పడింది. అంతేకాకుండా 2022, 2023 రెండు సంవత్సరాలకు రూ.18 కోట్ల యారణ్ సబ్సిడీ కార్మికులకు చెల్లించాల్సి ఉంది. గత ప్రభుత్వం బతుకమ్మ చీరల బకాయిలను చెల్లించకపోవడంతో వస్త్ర ఉత్పత్తికి పెట్టుబడులు లేక మరమగ్గాలను మూసివేసే పరిస్థితి నెలకొంది. జనవరి మాసంలో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ తీవ్ర సంక్షోభంలోకి కురుకుపోయింది. పెండింగ్ బిల్లులతో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ సంక్షోభంలో కూరుకుపోవడం నేత కార్మికులు ఆందోళనకు దిగారు.

ఈ నేపథ్యంలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం బతుకమ్మ చీరలతో పాటు, ప్రభుత్వ అన్ని శాఖల సంబంధించిన ఆర్డర్లు ఇస్తామని హామీ ఇవ్వడంతో సిరిసిల్ల నేత కార్మికులు మురిసిపోయారు. ఈ క్రమంలో స్కూలు యూనిఫామ్?లకు సంబంధించిన 44 లక్షల మీటర్ల ఆర్డర్లను సిరిసిల్ల నేత కార్మికులకు రేవంత్ నయా సర్కార్ అందించింది. అయితే స్కూల్ యూనిఫామ్ ఆర్డర్లు నేత కార్మికులకు కనీసం 15 నుంచి 25 రోజులు మాత్రమే ఉపాధి కల్పించాయి. స్కూల్ యూనిఫామ్ బట్ట తయారీ ముగియడంతో మళ్లీ ఇప్పుడు నేత కార్మికులకు ఉపాధి లేకుండా పోయింది. దాంతో కాంగ్రెస్ ప్రభుత్వంపై నేత కార్మికులు పెట్టుకున్న ఆశలు నిరాశ గానే మిగిలిపోయాయి. కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం కూడా బతుకమ్మ చీరల ఆర్డర్లను కొనసాగిస్తామని హామీ ఇచ్చింది. గత ప్రభుత్వం జనవరి నుంచి ఫిబ్రవరి నెల ప్రారంభంలోనే బతుకమ్మ చీరల ఆర్డర్లను సిరిసిల్లకు ఇచ్చేది. ఏప్రిల్ నెల ప్రారంభమైన ఇంతవరకు బతుకమ్మ చీరల ఆర్డర్లను జాడలేదు. దాంతో వేలమంది కార్మికులతో కార్మిక సంఘాలు ప్రభుత్వం వస్త్ర పరిశ్రమలు సంక్షోభంలో నుంచి నివారించాలని ఆందోళన కార్యక్రమాలు చేపట్టాయి.

## విద్యార్థులను హాస్టల్స్ నుండి వెళ్లగొట్టిన యూనివర్శిటీ

**టి మీడియా. ఏప్రిల్ 7,అహ్మదాబాద్:**



నమాజ్ వివాదం అనంతరం ఏడుగురు విదేశీ విద్యార్థులను గుజరాత్ యూనివర్శిటీ యాజమాన్యం హాస్టల్ నుండి వెళ్లగొట్టింది. నమాజ్ చేస్తున్న వీరిపై కొందరు దుండగులు దాడి చేసిన అనంతరం వారిని హాస్టల్స్ నుండి ఖాళీ చేయించినట్లు సీనియర్ అధికారి ఒకరు ఆదివారం తెలిపారు. హాస్టల్ ఆవరణలో నమాజ్ చేశారంటూ విదేశీ విద్యార్థులపై మార్చి 16న కొందరు దుండగులు దాడి చేసిన సంగతి తెలిసిందే. తజికిస్థాన్, శ్రీలంక విద్యార్థులు దాడి ఘటనతో ఆస్పత్రి పాలయ్యారు. ఈ ఘటన జరిగిన కొన్ని రోజుల అనంతరం ఆఫ్ఘనిస్థాన్, గాంబియన్ ప్రతినిధి బృందం యూనివర్శిటీని సందర్శించింది. భద్రతా చర్యలపై యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్‌తో సమావేశం నిర్వహించింది. ఈ అంశంపై యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ నిరజా గుప్తా మీడియాతో మాట్లాడారు. ఆఫ్ఘనిస్థాన్‌కు చెందిన ఆరుగురు విద్యార్థులు, తూర్పు ఆఫ్రికాకు చెందిన మరో విద్యార్థి చదువు పూర్తయినా హాస్టల్‌లోనే ఉంటున్నట్లు గుర్తించామని అన్నారు. అడ్మినిస్ట్రేటివ్ వర్క్ కారణంగా హాస్టల్‌లో మాజీ విద్యార్థులుగా ఉంటున్నారని అన్నారు. దీంతో వారు ఇకపై హాస్టల్‌లో ఉండాల్సిన అవసరంలేదని, తమ దేశాలకు తిరిగి వెళ్లేలా ఏర్పాట్లు చేశామని అన్నారు. విదేశాలకు వెళ్లేందుకు అవసరమైన పత్రాలను పూర్తి చేశామని, ఇక వారు సురక్షితంగా వారి దేశాలకు వెళ్లవచ్చు అని అన్నారు. మాజీ విద్యార్థులు హాస్టల్‌లో ఉంచడం ఇష్టంలేదని అన్నారు. ఆయా దేశాల రాయబారులకు సమాచారం ఇచ్చామని, హాస్టల్స్‌ను కూడా ఖాళీ చేయాల్సిందిగా ఆదేశించామని చెప్పారు. గుజరాత్ యూనివర్శిటీలో సుమారు 300కు పైగా విదేశీ విద్యార్థులు ఉన్నట్లు సమాచారం.



## పొంగులేటి కుమారుడికి చెన్నై కస్టమ్స్ శాఖ సమన్లు

**టి మీడియా. ఏప్రిల్ 7,హైదరాబాద్ :**

తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కుమారుడు హర్ష రెడ్డికి చెన్నై కస్టమ్స్ అధికారులు సమన్లు పంపారు. కోట్లాది రూపాయల విలువైన లగ్జరీ గడియారాల స్మగ్లింగ్ లో హర్ష రెడ్డి పాత్ర ఉందన్న ఆరోపణలపై చెన్నై కస్టమ్స్ శాఖ ఈ సమన్లు జారీ చేసినట్టు సమాచారం. వాస్తవానికి ఏప్రిల్ 4న తమ ఎదుట విచారణకు హాజరు కావాలని అధికారులు కోరగా, తాను డెంగ్యూ జ్వరంతో బాధపడుతున్నానని, ఇప్పుడు విచారణకు రాలేనని హర్ష రెడ్డి తెలిపినట్టు అధికార వర్గాలు పేర్కొన్నాయి. డాక్టర్ల సలహా మేరకు విశ్రాంతి తీసుకుంటున్నానని, ఏప్రిల్ 27 తర్వాత విచారణకు వస్తానని అతడు పేర్కొన్నట్టు ఆయా వర్గాలు తెలిపాయి. కాగా, ఈ వ్యవహారంపై హర్ష రెడ్డి జాతీయ మీడియాతో మాట్లాడుతూ, ఈ కేసుతో తనకెలాంటి సంబంధం లేదని స్పష్టం చేశాడు. ఇది పూర్తిగా నిరాధారమైన అంశం అని, తనకు సమన్లు రావడం ఆశ్చర్యం కలిగిస్తోందని అన్నాడు. ప్రస్తుతం తాను అనారోగ్యంతో బాధపడుతున్నానని వెల్లడించాడు.

## బీఆర్ఎస్ అక్రమాలలో కాంగ్రెస్ పార్టీకీ భాగస్వామ్యం

- బిజెపి నాయకులు నారాయణ, రవీందర్

**టీ మీడియా, ఏప్రిల్ 7, వనపర్తి బ్యూరో :**




మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నికలో అధికార కాంగ్రెస్, బిఆర్ఎస్ అనైతిక రాజకీయాలను పట్టణ ప్రజల అసహ్యించుకుంటున్నారు. అని బిజెపి నాయకులు డి.నారాయణ, మున్నూరు రవీందర్ ఆరోపించారు.

ఆదివారం బిజెపి జిల్లా కార్యాలయంలో జిల్లా అధికార ప్రతినిధి జిల్లా మీడియా ఇంచార్జ్ పెద్దిరాజు ఆధ్వర్యంలో వనపర్తి మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నికకై టిఆర్ఎస్ కాంగ్రెస్ కుమ్మకు రాజకీయాలు మరియు రోడ్ల విస్తరణ పై పాత్రికేయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. బిజెపి జిల్లా అధ్యక్షులు డి. నారాయణ మాట్లాడుతూ గత నాలుగు మాసాలుగా చైర్మన్, వైస్ చైర్మన్ మార్పు విషయంలో జుగుప్సాకరమైన రీతిలో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల రాజకీయాలను పట్టణ ప్రజలు అసహ్యించుకుంటున్నారని, బిఆర్ఎస్ చైర్మన్ వైస్ చైర్మన్ హయాంలో అవినీతి జరిగిందని పదేపదే ఆరోపణలు, ఆందోళనలు చేసిన కాంగ్రెస్ పార్టీ ఏ విధంగా బిఆర్ఎస్ కౌన్సిలర్లను పార్టీలో చేర్చుకొని చైర్మన్ వైస్ చైర్మన్ గా ఎన్నిక చేయడంలో అంతర్యం ఏమిటని బీఆర్ఎస్ చేసిన అక్రమాలలో కాంగ్రెస్ పార్టీకీ కూడా భాగస్వామ్యం ఉందని దానిలో భాగంగానే ఇరు పార్టీలు కుమ్మకు రాజకీయాలు టిఆర్ఎస్ కౌన్సిలర్లను చైర్మన్ వైస్ చైర్మన్ గా ఎన్నికయ్యేల ఏర్పాటు చేశారని ఆరోపించారు.

బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు మున్నూరు రవీందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వనపర్తి పట్టణాన్ని అభివృద్ధిలో పరిగెత్తిస్తామని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే మెగారెడ్డి, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డా. జిన్నారెడ్డి వనపర్తి పట్టణంలో అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల విస్తరణ మూలన పడేశారని పట్టణ అభివృద్ధిని పక్కకు నెట్టేసి అధికారం కోసం ఎమ్మెల్యే వర్గం, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడి వర్గం ప్రతిపక్ష పార్టీ కౌన్సిలర్లను, సర్పంచ్లను, ఎంపీటీసీలను చేర్చుకోవడం పైన ధ్యాస పెట్టారని, కౌన్సిలర్లకు, ప్రజాప్రతినిధులకు పార్టీ మారే చేరే స్వేచ్ఛ ఉంటుందని కానీ పార్టీ మారిన సమయంలోనే పార్టీ ద్వారా వచ్చిన పదవికి కూడా రాజీనామా చేయాలని కానీ వనపర్తి మున్సిపాలిటీలో అధికారం కోసం అనైతిక చర్యలకు పాల్పడ్డ బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులను అనర్హులుగా ప్రకటించి పాలక వర్గాన్ని రద్దు పరచాలని అదేవిధంగా ఇప్పటికైనా వనపర్తి రోడ్ల విస్తరణ పై దృష్టి సారించి వెంటనే పనులు ప్రారంభించాలని రోడ్ల విస్తరణ బాధితులకు ప్రభుత్వ నిబంధన ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వం స్పందించకపోతే భారతీయ జనతా పార్టీ వనపర్తి జిల్లా పార్టీ తరఫున ఆందోళన కార్యక్రమాలు ఉదృతం చేయనున్నామని పేర్కొన్నారు.

ఈ సమావేశంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రామన్న గారి వెంకటేశ్వర రెడ్డి, పి.విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా కార్యదర్శి ప్రభాకర్, పట్టణ అధ్యక్షులు బచ్చు రాము, మండల అధ్యక్షులు నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు ఫైనాన్స్ కంపెనీల ఆగడాలను అరికట్టాలి

- సిపిఎం ఖమ్మం జిల్లా కమిటీ డిమాండ్

**టి మీడియా. ఏప్రిల్ 7,ఖమ్మం:**



ఖమ్మం నగరంలో రోజు రోజుకు కొత్త, పాత వాహనాలపైన ఫైనాన్స్ చేస్తున్న కంపెనీల ఆగడాలు మితి మీరిపోతున్నాయని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు,సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు యర్రా శ్రీకాంత్‌లు ఆరోపించారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో లోకల్ ఆటోలలో ప్రయాణం చేయాలంటే కూలి, నాలి చేసుకొని సంపాదించుకున్న 100, 200 రూపాయలు కూడా సరిపోని పరిస్థితుల్లో సాధారణ ప్రజలు ఏదో ఒక చిన్న పాటి మోటార్ సైకిల్ కొనుక్కుని జీవనం కొనసాగించాలని, సెకండ్ హ్యాండ్ వాహనాల షోరూంలను ఆశ్రయిస్తూ ఫైనాన్స్‌లో వాహనం తీసుకొని జీవనం సాగిస్తున్న తరుణంలో నెలసరి వాయిదాలు (ఈవీఎంలు) సరిగ్గా కట్టడం లేదని కష్టమర్లపైన ఫైనాన్స్ కంపెనీలు దురుసుగా ప్రవర్తించడం, అనేక రీతుల్లో దౌర్జన్యం చేస్తున్నా కూడా సంబంధిత అధికారులు నిమ్మకు నిమ్మకు నీరెత్తినట్లుగా ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు. ఖమ్మం నగరంలో పుట్ట గొడుగుల్లా ఫైనాన్స్ సంస్థలు ఉన్నాయని ఆరోపించారు. అనుమతులు లేనటువంటి ఫైనాన్స్ సంస్థలపై చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. పొట్ట చేత పట్టుకొని బ్రతుకుదెరువు కోసం ఖమ్మం పట్టణ వచ్చిన వినయ్ అనే ఉత్తర ప్రదేశ్ కార్మికుడు మోహన్ సాయి ఫైనాన్స్ సంస్థ వేధింపుల వల్ల ఆత్మహత్య చేసుకున్నాడని, దీనిని హత్యగా పరిగణించి రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు లొంగకుండా హత్య నేరం కింద సంబంధిత ఫైనాన్స్ సంస్థపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, రికవరీ ఏజెంట్ల పైన కేసు నమోదు చేయాలని, చనిపోయిన వినయ్ కుటుంబానికి 20లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అనుమతులు లేని ప్రయివేటు ఫైనాన్స్ కంపెనీలపై వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## బోల్తాపడ్డ బస్సు.. నలుగురు మృతి


**టి మీడియా. ఏప్రిల్ 7,హౌలాలకెరె :**



బస్సు బోల్తాపడి నలుగురు మృతి చెందిన ఘటన కర్నాటకలో ఆదివారం తెల్లవారుజామున జరిగింది. ఈ ప్రమాదంలో 30 మందికి పైగా గాయపడ్డారు. పోలీసుల కథనం మేరకు %శా% నిన్న తెల్లవారుజామున 36 మంది ప్రయాణికులతో ఓ ప్రయివేటు బస్సు బెంగళూరు నుంచి గోకర్ణకు వెళుతుండగా, హౌలాలకెరె టౌన్ సమీపంలో బస్సు అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో నలుగురు ప్రయాణికులు అక్కడికక్కడే మరణించగా, మరో 30 మందికి తీవ్ర గాయాలయ్యాయి. ఘటనా స్థలానికి పోలీసులు చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడినవారిని హెలాల కెరె ఆస్పత్రికి తరలించారు. వారిలో 8 మంది పరిస్థితి విషమంగా ఉందని తెలిపారు. డ్రైవర్ బస్సును అతివేగంగా నడపడంతోనే నియంత్రణ కొల్పోయి బోల్తా పడినట్టు చెప్పారు. మృతుల్లో ఇద్దరిని జగదీష్ (45), గణపతి (40)గా గుర్తించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## భగభగమంటున్న భానుడు

**టి మీడియా. ఏప్రిల్ 7,భద్రాద్రి కొత్తగూడెం :**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా సూర్యభగవానుడు భగభగమంటున్నాడు. ఉదయం 7 గంటల నుంచి ఎండ, ఉక్కపోతతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. జిల్లా వ్యాప్తంగా అత్యధికంగా ఉష్ణోగ్రతలు నమోదు కాగా.. పీనపాక నియోజకవర్గ పరిధిలోని అశ్వాపురం మండలంలో 43.4 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు అయ్యింది. అత్యల్పంగా బూర్గంపహాడ్ మండలం లో 39. 9 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు అయిందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. వేసవి పట్ల జాగ్రత్తలు పాటించకపోతే ప్రాణాపాయం తప్పదని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

- జెఎస్ఆర్ ఫౌండేషన్ నిర్వాహకులు జె.సతీష్ రాజు

**టీ మీడియా, ఏప్రిల్ 7, వనపర్తి బ్యూరో :**



కొత్తకోట పట్టణం 11వ వార్డుకు చెందిన జెట్ పోల్ భోగం బాలరాజ్ (45) అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న జె.ఎస్. రాములు ఫౌండేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, పూలమాలలతో నివాళు లర్పించారు. అనంతరం అంత్యక్రియల నిమిత్తం మూడు వేల రూపాయలు (3000/-) ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తకోట మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు జె.యం. మిషేక్, సిపిఎం వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు నిక్సన్, జెఎస్ఆర్ ఫౌండేషన్ నిర్వాహకులు జె.సతీష్ రాజు, శ్యామ్ కుమార్, కర్ణ కుమార్, నాయకులు జే.ఆర్.కుమార్, ఏసు, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## దినసరి కూలీలకు నీటి వసతి ఏర్పాటు చేయాలి

- దయానంద్ ముదిరాజ్


**టీ మీడియా, ఏప్రిల్ 7, వనపర్తి బ్యూరో :**



వనపర్తి పట్టణంలో వనపర్తి నియోజకవర్గ కాంటెస్టడ్ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి దయానంద్ ముదిరాజ్ అంబేద్కర్ చౌరస్తా ప్రభుత్వ కళాశాల క్రీడాప్రాంగణం సమీపంలో దినసరి కూలి కార్మికులను ఆదివారం సందర్శించారు. దినసరి కూలి కార్మికులు వారి ఆవేదన ను దయానంద్ ముదిరాజ్ కు తెలిపారు. రోజు ప్రాంగణంలో ఉదయం 8 నుంచి 10 గంటల సమయం వరకు వందల సంఖ్యలో దినసరి కూలి ఉపాధి కోసం వస్తాం. ఇక్కడ మా కష్టాలను పట్టించుకునే వారే లేరని ఆవేదన వ్యక్తం చేశారు. ఎండైనా వానైనా చలి అయినా రోడ్డు మీద నిలబడాల్సిందే. పనికి వెళ్లక ముందే వేసవి ఎండలో ఇబ్బందికి గురతున్నాము. కనీసం మంచినీటి సౌకర్యం లేక మహిళలు, వృద్ధులు చాలా ఇబ్బందులు పడుతున్నా మళ్ళీ ఇంత కష్టపడ్డ పని దొరుకుతుందో లేదో తెలియని పరిస్థితి ఏర్పడుతుంది. పని దొరికిన రోజు పనికి వెళ్తాము లేకపోతే నిరాశతో ఇంటికి వెళ్తాము అని తెలిపారు. కొంతమంది కార్మికులకు లేబర్ కార్డులు కూడా లేవు. అని ఆవేదన వ్యక్తం చేశారు. మా ఆరోగ్యం కుంటూ పడుతున్న కూలికి వస్తాము. యజమానులు యువకులుగా ఉన్న వారికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారని తెలిపారు. అడ్డా లేక ఎవరి ఇంటి ముందు నిల్చున్న ఇంటి వారు ఇబ్బందులు గురి చేస్తున్నారు. అధికారులు , ప్రభుత్వం మా బాధను అర్థం చేసుకోని కార్మికులకు బాసటగా ఉండాలని కోరారు. మరి కొంతమంది కార్మికులు లేబర్ కార్యాలయంలో డెలివరీ, డెత్, వివాహ సహాయం కోసం దరఖాస్తులు అందజేస్తే ఇంతవరకు డబ్బులు అందడం లేదని వాపోయారు. మీ సమస్యలు అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని దయానంద్ తెలిపారు.

## కాంగ్రెస్ గూటికి భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం

**టి మీడియా. ఏప్రిల్ 7,హైదరాబాద్:**



భద్రాచలం బీఆర్ఎస్ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు కారు దిగి ఆదివారం కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వెంకట్రావుతోపాటు ఆయన సహచరులు కూడా హస్తం పార్టీలో చేరారు. గతేడాది డిసెంబర్ లో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ కేవలం ఒకే ఒక్క స్థానంలో గెలిచింది. భద్రాచలం నుంచి తెల్లం వెంకట్రావ్ విజయం సాధించారు. మిగిలిన 8 స్థానాల్లోనూ కాంగ్రెస్ విక్టరీ కొట్టింది. ఇక ఇప్పుడు వెంకట్రావు కూడా కాంగ్రెస్ లో చేరడంతో 9 ఉమ్మడి ఖమ్మం జిల్లా హస్తం వశమైంది. ఇక ఇప్పటికే ఖైరతాబాద్ నుంచి గెలిచిన దానం నాగేందర్, స్టేషన్ ఘన్ పూర్ నుంచి గెలిచిన కడియం శ్రీహరి కూడా బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ లో చేరారు.

## మయూరి ఆసుపత్రిలో తనిఖీలు

- షో కాజ్ నోటీసు జారీ

**టీ మీడియా, ఏప్రిల్ 7,ఖమ్మం :**




మయూరి మల్టీ స్పెషలిటి ఆసుపత్రి ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి మాలతి, ఉప జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి సైదులు కలసి తమ సిబ్బంది తో ఆకస్మికంగా తనిఖీలు చేసి ఆలోపతిక చట్ట నిబంధనలు పాటించకుండా, ఆపరేషన్ థియేటర్ నందు ఉపయోగించిన వాయిల్స్, లోడెడ్ సిరంజెస్ ఉంచటం, అన్ని స్పెషలటీస్ కు వక్కటే ఆపరేషన్ తీయేటర్ ఉండటం, వెయిటింగ్ రూమ్ లేకపోవటం, స్త్రీ, పురుషులకు విడిగా టాయిలెట్ సౌకర్యం లేకపోవటం స్టేరిల్జేషన్ బయట ఉండటం, వ్యాధులు శోకకుండా ఉండేందుకు తగిన ఏర్పాట్లు చేయకపోవడం, అవుట్ పేషెంట్ రిజిస్టర్ సరిగ్గా వ్రాయకపోవట, ఎం టీ పి పర్మిషన్ లేకపోయినా అబార్షన్లు జరుగుతుందడం, ఈ ఎస్ ఐ పర్మిషన్ సర్టిఫికెట్, స్పెషలిటీ సర్వీస్ ల బోర్డు డిస్ప్లే ఉంచకపోవడం లాంటి ని గుర్తించి ఆసుపత్రి నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్నట్లు గుర్తించి, ఆపరేషన్ థియేటర్ ను సీస్ చేసి, పై విషయం లకు వివరణ ఇవ్వమని షో కాజ్ నోటీసు జారీ చేశారు. అల్లోపతి క్ చట్టం నిబంధన లు పాటించక ఆసుపత్రి ని నిర్వహిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకొంటామని ఆమె తెలిపారు ఈ కార్యక్రమం లో డిప్యూటీ డెమో సాంబశివ రెడ్డి, ఉపేందర్, నజీర్ లు పాల్గొన్నారు.




## ఉచిత మహా ప్రజా వైద్య శిబిరం

**టి మీడియా,ఏప్రిల్ 7, మేళ్ళ చెరువు రూరల్:**

కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ లో భాగంగా మై హెూం సిమెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేళ్లచెరువు సంస్థ వేపల మాధవరము గ్రామము లో సంకల్ప హాస్పిటల్స్ ఖమ్మం వారి సౌజన్యము తో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సంస్థ ప్రెసిడెంట్ యూనిట్ హెడ్ యన్.శ్రీనివాసరావు ప్రారంబించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. మై హెూం సిమెంట్స్ ఆధ్వర్యంలో సి.ఎస్.ఆర్ కార్యక్రమాల క్రింద ప్రతీ ఏటా పరిసర గ్రామాల యందు ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు ఈ వైద్య శిబిరం నందు అధిక రక్తపోటు, మధుమేహం ,గుండె మరియు స్త్రీలకు సంబంధించిన వ్యాధులు, చిన్న పిల్లలకు వచ్చే వ్యాధుల కు ఉచితంగా పరీక్షలు చేసి మందులు అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు.

ఇటువంటి కార్యక్రమాలను గ్రామస్తులు వినియోగించుకోవాలని ఆయన అన్నారు. పరిసర గ్రామాల అభివృద్ధికి సంస్థ ఎప్పుడూ ముందుంటుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరము నందు సుమారు 522 మంది స్థానిక ప్రజలకు ఉచితంగా పరీక్ష చేసి మందులు అందజేసినట్లు అయన తెలిపారు.

వైద్య బృందం డాక్టర్ చైతన్య యం.డి (న్యూరో ),

డాక్టర్ ప్రియంకా వర్మ, డాక్టర్ కీర్తి (జనరల్ మెడిసిన్) పాల్గొన్నట్టు అలాగే సంస్థ వైద్య అధికారి డాక్టర్ సాయి కిరణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు మాజీ సర్పంచ్ సునీతా బాలరాజు, %వీుజ% కొండల్ రావు, జనరల్ మేనేజర్ డాక్టర్ నాగేశ్వర రావు ,సంస్థ అడ్వైజర్ జగన్నాథ రావు, రత్నం, ఏజియం శ్రీనివాస్, హెల్త్ ఆఫీసర్ శ్రీను, నాయుడు పాల్గొన్నారు.



## డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి ఇఫ్తార్ విందు

**టీ మీడియా, ఏప్రిల్ 7, వనపర్తి బ్యూరో :**

ఖిల్లా గణపురం మండల కేంద్రంలోని మసీదులో ముస్లిం సహెూదరులకు ఎఐసిసి కార్యదర్శి రాష్ట్ర ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. మసీదులో ముస్లిం సోదరులు మత పెద్దలతో పాటు కలసి ఆయన ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అతి పవిత్రమైన రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు చేపట్టిన ముజాయిద్ ఇంతియాజ్ అజీమ్ గౌస్ ముస్లిం సహెూదరులందరికీ ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం రాజేంద్రప్రసాద్ యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్, జిల్లా వికలాంగుల కమిటీ అధ్యక్షుడు గంజాయి రమేష్, జిల్లా డాక్టర్ సెల్ అధ్యక్షులు నరేందర్ గౌడ్, దామోదర్ రెడ్డి, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎం దేవన్న యాదవ్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు కొకి వెంకటేష్ మత్స్యకార కమిటీ జిల్లా ఉపాధ్యక్షులు నరేందర్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మున్నూరు జయకర్, చిట్యాల లింగస్వామి బాలరాజు యాదవ్, మామిళ్ళ అనిల్ కుమార్ యాదవ్, మండల రైతు సంఘం అధ్యక్షుడు కే బాల్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి వాసా నాగేశ్వర్ రాంబాబు శర్మ, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు యాదగిరి,కాజా, బీరయ్య కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్‌ఎస్‌పై మంత్రి సీతక్క ఫైర్..

## -సమావేశంలో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు





**టి మీడియా. ఏప్రిల్ 7,మంచిర్యాల :**జిల్లాలో మంత్రులు శ్రీధర్ బాబు, సీతక్క పర్యటించారు. ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు అధ్యక్షతన పెద్దపల్లి పార్లమెంట్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న మంత్రులు బీఆర్ఎస్, బీజేపీల?పై నిప్పులు చెరిగారు.బీఆర్ఎస్?పై మంత్రి సీతక్క ఫైర్.. కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు..మంచిర్యాల జిల్లాలో మంత్రులు శ్రీధర్ బాబు, సీతక్క పర్యటించారు. ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు అధ్యక్షతన పెద్దపల్లి పార్లమెంట్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న మంత్రులు బీఆర్ఎస్, బీజేపీల?పై నిప్పులు చెరిగారు. పదేళ్లు రైతులను నట్టేట్ట ముంచిన బీఆర్ఎస్, బీజేపీలు మొసలి కన్నీరు కారుస్తూ రైతు దీక్షలంటూ కొత్త డ్రామాలకు తెరలేపారంటూ మంత్రి సీతక్క ఆరోపించారు. కరువు తెచ్చిందే బీఆర్ఎస్ అని.. ప్రాజెక్ట్?లు పేరుతో రాష్ట్ర ప్రజలను ఇన్నాళ్లు నమ్మించారని.. తీరా ప్రభుత్వం మారగానే అసలు నిజాలు ప్రకృతే కళ్లకు కట్టినట్టు చూపిందని సీతక్క ఆరోపించారు. హామీలు అమలు చేయడం లేదని ప్రతిపక్షాలు గగ్గోలు పెడుతున్నాయని.. పార్లమెంట్ ఎన్నికల కోడ్ ముగియగానే అన్ని హామీలు పక్కాగా అమలు చేస్తామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఎంత జోష్?తో పని చేశారో అంతకు మించిన జోష్?తో పని చేసి పార్లమెంట్ ఎన్నికల్లో భారీ విజయాన్ని కట్టబెట్టాలని కార్యకర్తలను కోరారు. పెద్దపల్లి పార్లమెంట్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్?సాగర్ రావు, చెన్నూర్ ఎమ్మెల్యే వినోద్, వివేక్, ఎంపి అభ్యర్థి వంశీకృష్ణ పాల్గొన్నారు.పార్లమెంట్ ఎన్నికలలో అభ్యర్థులను చూసి ఓటు వేయండని.. పెద్దపల్లిలో యువకుడు వంశీని ముందుంచామని.. యువతకు పట్టం కట్టాలని మంత్రి శ్రీధర్ బాబు కోరారు. కాంగ్రెస్ సర్కార్ ఇచ్చిన ప్రతీ మాటను నిలబెట్టుకుంటుందని పేర్కొన్నారు. ఆరు గ్యారంటీలు అమలు చేస్తున్నామని.. ఎన్నికల కోడ్ వల్ల ఆటంకం కలిగిందని తెలిపారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో బంగారు తెలంగాణను అప్పుల తెలంగాణగా మార్చారని ఆరోపించారు. గాడి తప్పిన ఆర్థిక వ్యవస్థను దారిలో పెడుతున్నామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. 2 వందల యూనిట్ల ఫ్రీ కరెంట్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామన్నారు. ఇవి బీఆర్ఎస్ పార్టీ వాళ్లు సైతం పొందుతున్నారన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో ఆర్థిక వ్యవస్థను ఆగం చేశారని దుయ్యబట్టారు. రాష్ట్రంపై 7 లక్షల కోట్ల అప్పుల భారం మోపారని మంత్రి తెలిపారు.బీఆర్ఎస్ ఇన్నాళ్లు రైతులను లూటీ చేసిందని.. రైతుదీక్షలంటే ఇప్పుడు దొంగ నాటకాలు ఆడుతున్నారని ఆరోపించారు మంత్రి సీతక్క. రాహుల్ గాంధీ పీఎం అయితేనే మన కష్టాలు పోతాయని.. దేశ అభివృద్ధికి యువ నాయకత్వం కావాలంటే పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి అభ్యర్థిగా వంశీని గెలిపించండని కోరారు మంత్రి సీతక్క. రాష్ట్రాన్ని కేసీఆర్.. దేశాన్ని మోడీ లూటీ చేశారని ఆరోపించారు సీతక్క. ఉమ్మడి ఆదిలాబాద్?లో విమానాశ్రయం, సీసీఐ పునరద్ధరిస్తామంటూ ఇదే మోడీ ప్రభుత్వం హామీ ఇచ్చిందని.. సింగరేణిని ప్రైవేటీకరణ చేసి ఈ ప్రాంతాన్ని నిండా ముంచిన చరిత్ర బీజేపీదేనని దుయ్యబట్టారు సీతక్క. ఆదివాసీ ప్రాంతాల్లోని ఖనిజ సంపదను అదానీ, అంబానీలకు కట్టబెడుతూ ఆదివాసీల పొట్టకొట్టిన చరిత్ర బీజేపీదేనని అన్నారు. ఇక్కడ ఉన్నటువంటి ఆస్తులు వాళ్ల దోస్తులకు కట్టబెట్టేందుకే మోడీ ప్రభుత్వం పాలన చేస్తుందని ఆరోపించారు సీతక్క. ఇటు రాష్ట్రంలో అధికారం పోగానే కేసీఆర్ రైతుల క్షేమమంటూ బయలుదేరారని.. రైతులకు క్షామాన్ని మిగిల్చిందే కేసీఆర్ అని తెలిపారు సీతక్క. ఫోన్ ట్యాపింగ్?లు, లిక్కర్ స్కాం కేసులను డైవర్ట్ చేయడానికే ఈ దొంగ రైతుదీక్షల రాజకీయమంటూ కేసీఆర్, బీఆర్ఎస్ దీక్షలపై భగ్గుమన్నారు సీతక్క. కేసీఆర్ ట్రాప్?లో పడినా.. పరివార్ పరివార్ అంటున్న మోడీ ట్రాప్?లో పడినా నిండా మునుగుతాం జాగ్రత్తా అంటూ ప్రజలను హెచ్చరించారు. ప్రజలు కాంగ్రెస్?ను ఆశీర్వదించి రాష్ట్రంలో ప్రభుత్వాన్నిచ్చారని.. కేంద్రంలోను అదే తీరున ఆశీర్వదించాలని కోరారు.

# బిఆర్ఎస్అభ్యర్థిగా నివేదిత..

## -ఫైనల్ చేసిన గులాబీ బాస్



**టి మీడియా. ఏప్రిల్ 7,హైదరాబాద్:** బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా పనిచేసిన లాస్య నందిత మృతితో.. కంటోన్మెంట్ స్థానంలో ఎన్నికలు జరుగుతున్నాయి. పార్లమెంటు ఎన్నికలతో పాటు మే 13న ఈ అసెంబ్లీ స్థానంలో కూడా ఉప ఎన్నిక నిర్వహిస్తారు. కంటోన్మెంట్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎవరిని పెట్టాలా అనే అంశంపై బీఆర్ఎస్ కసరత్తు కంప్లీట్ చేసింది. కంటోన్మెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి విషయంలో, పార్టీ నేతలతో కలిసి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎక్సర్‌సైజ్ చేశారు. ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో జరిగిన ఈ భేటికి కేటీఆర్, హరీష్‌రావు కూడా హాజరయ్యారు. దివంగత లాస్య నందిత కుటుంబ సభ్యులతో పాటు కంటోన్మెంట్ నియోజకవర్గ పరిధిలోని గులాబీ పార్టీ ముఖ్య నేతలు కూడా ఈ భేటీలో పాల్గొన్నారు.సికింద్రాబాద్ కంటోన్మెంట్ బి ఆర్ ఎస్ అభ్యర్థిగా నివేదిత పేరు ఖరారు చేశారు. రెండు మూడు రోజుల్లో ఈ విషయాన్ని కేసీఆర్ అధికారికంగా ప్రకటించనున్నారు. దివంగత ఎమ్మెల్యే సాయన్న కూతురు నివేదిత. కారు యాక్సిడెంట్‌లో మరణించిన లాస్య నందితకు నివేదిత సోదరి అవుతారు. ఇక ఇప్పటికే కంటోన్మెంట్ నుంచి తమ అభ్యర్థిగా శ్రీ గణేష్ పేరును అధికారికంగా ప్రకటించింది కాంగ్రెస్. మరోవైపు కంటోన్మెంట్ కేండిడేట్‌పై బీజేపీ ఇంకా ఎటూ తేల్చలేదు. కమలం పార్టీ అభ్యర్థి ఎప్పుడు ఖరారవుతారా అని ఆ పార్టీ శ్రేణులు ఎదురు చూస్తున్నాయి.ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలైన బీఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల్లోనైనా సత్తా చాటాలని భావిస్తోంది. కనీసం సగానికిపై పైగా సీట్లు దక్కించుకోవాలని తీవ్ర కసరత్తులు చేస్తోంది. అయితే సిట్టింగ్ ఎంపీలు చేజారినా వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. ఈ నేపథ్యంలో కీలక పార్లమెంట్ స్థానాలతో పాటు కంటోన్మెంట్ స్థానాన్ని తమ ఖాతాలో వేసుకొని ఫిక్స్ అయ్యింది బీఆర్ఎస్

# ముస్లిం సోదరులకు నామ ఇఫ్తార్ విందు





**టీ మీడియా ,ఏప్రిల్ 7,ఖమ్మం :** ఖమ్మం ఖిల్లా లోపల ఉన్న మసీదులో ఆదివారం రాత్రి జరిగిన ఇఫ్తార్ విందులో ఖమ్మం బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులందరికీ శుభాకాంక్షలు తెలియజేసి, ఇఫ్తార్ విందు ఇచ్చారు.రంజాన్ పండుగను ఘనంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ముస్లిం మైనారిటీ నేతలను కలిసి ఎన్నికల్లో సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఖమర్, కార్పొరేటర్ షౌకత్ అలీ , ఎం.డి కుమార్, శీలంశెట్టి వీరభద్రం ,ఎస్.కె మక్బూల్, డివిజన్ మైనార్టీ నాయకులతో పాటు పార్టీ నాయకులు తాళ్లూరి జీవన్, నామ సేవా సమితి నాయకులు తాళ్లూరి హరీష్,సరిపూడి సతీష్, గోపి, రాజేష్, చీకటి రాంబాబు, కృష్ణ ప్రసాద్, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం అనుచిత వాఖ్యలు

## • జగన్‌కు ఎన్నికల సంఘం నోటీసు




**టి మీడియా. ఏప్రిల్ 7,అమరావతి:**

సీఎం తన ప్రసంగాల్లో అనుచిత వ్యాఖ్యలు చేశారని తెదేపా సీనియర్ నేత వర్ల రామయ్య సీఈవోకు ఫిర్యాదు చేశారు. దీంతో సీఎం జగన్‌కు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముకేశ్ కుమార్‌మీనా నోటీసు ఇచ్చారు.అనుచిత వ్యాఖ్యలు కోడ్ ఉల్లంఘన కిందకు వస్తాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై స్పందించిన సీఈవో.. చంద్రబాబుపై చేసిన వ్యాఖ్యలకు 48 గంటల్లో వివరణ ఇవ్వాలని నోటీసులో పేర్కొన్నారు. సకాలంలో స్పందించకపోతే ఈసీ చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు.ఇటీవల నిర్వహించిన సిద్ధం సభల్లో జగన్ మాట్లాడుతూ.. ప్రజలను మోసం చేయడమే చంద్రబాబు అలవాటు చేసుకున్నారంటూ విమర్శలు చేశారు. అరుంధతి సినిమాలో పశుపతితో చంద్రబాబును పోల్చుతూ కామెంట్లు చేశారు. ఈ వ్యాఖ్యలపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిన టీడీపీ నేతలు ఈసీకి ఫిర్యాదు చసశారు. దీంతో స్పందించిన రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముకేశ్ కుమార్ మీనా జగన్ కు నోటీసులు జారీ చేశారు. టీడీపీ అధినేత చంద్రబాబుకు సైతం ఈసీ నోటీసులు జారీ చేసింది. ఎమ్మిగనూరు, మార్కాపురం, బాపట్ల సభల్లో వైసీపీ అధినేత, సీఎం జగన్ పై ఆయన అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారన్న వైసీపీ నేతల ఫిర్యాదుకు స్పందించిన ఈసీ చంద్రబాబుకు నోటీసులు ఇచ్చింది. 48 గంటల్లో ఈ వ్యాఖ్యలపై వివరణ ఇవ్వాలని నోటీసుల్లో పేర్కొంది ఈసీ.

# అమెరికాలో భారీ అగ్నిప్రమాదం

## 11 మంది మృతి



**టి మీడియా. ఏప్రిల్ 7, హైదరాబాద్:**

అమెరికాలోని మెక్సికోలో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఆదివారం నగరంలోని ఆయిల్ కంపెనీలో భారీగా మంటలు చెలరేగాయి. ఈ మంటల్లో చిక్కుకుని దాదాపు 11 మంది సజీవ దహనమయ్యారు. స్థానికుల సమాచారంతో విషయం తెలుసుకున్న అధికారులు హుటాహుటిన అక్కడ చేరుకున్నారు. ఫైర్ ఇంజన్ల సాయంతో మంటలు ఆర్పే ప్రయత్నం చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# దిమ్మ తిరిగే మైగ్రేన్



**మైగ్రేన్... ఇతర తలనొప్పుల వంటిది కాదు. మైగ్రేన్ తలనొప్పి కళ్ల చివరి భాగాల్లో తళతళలాడే వెలుతురుతో, దృష్టి వక్రీకరణ, కాంతి సున్నితత్వంతో మొదలవుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో సెల్‌ఫోన్ వెలుతురును కూడా చూడలేరు. నిద్రపోతేనే కాస్త ఉపశనమం కలుగుతుంది. ఇతర తలనొప్పులకు మైగ్రేన్‌కు చాలా తేడా ఉంది. అన్ని తలనొప్పులను మైగ్రేన్ అని చెప్పలేం. మైగ్రేన్ నివారణ మన చేతుల్లోనే ఉంది. అవగాహన పెం చుకోవడమే దీనికి మార్గం.**

మైగ్రేన్ గ్రీకు పదం 'హెమిక్రనియోస్' నుంచి వచ్చింది. దీని అర్థం సగం తల అని. తలనొప్పి చాలా సాధారణంగా ఎదురయ్యే సమస్య. మనలో ప్రతీ ఒక్కరు ఎప్పుడో ఒకసారి తలనొప్పితో బాధపడి ఉంటారు. తరచుగా తలనొప్పితో బాధపడేవారిలో ఆ తలనొప్పికి రకరకాల కారణాలుంటాయి. ఈ తలనొప్పి తలంతా రాదు. తలలో సగభాగంలోనే వస్తుంది. ఇది ఎంతో ఇబ్బందిపెడుతుంది. వికారంగా ఉంటుంది. ఇలా తరచుగా తలనొప్పి వచ్చే వారిలో కనిపించే కారణం మైగ్రేన్ తలనొప్పి. దీన్ని పార్శ్వపు నొప్పి అంటారు. ఈ మైగ్రేన్ తలనొప్పి ఉన్నవారిలో తలనొప్పి తరచుగా రావడంతోపాటు కొన్ని ప్రత్యేక లక్షణాలుంటాయి.

### లక్షణాలు

మైగ్రేన్ తలనొప్పి ఉన్నవారిలో తలనొప్పి ఒక పక్క మొదలై మొత్తం తలంతా వ్యాపిస్తుంది. మొదట చిన్నగా మొదలై తీవ్రత పెరుగుతుంది. కొందరిలో వాంతులు అవడం, కడుపులో వికారం లాంటి లక్షణాలు ఉంటాయి. నొప్పి వచ్చిన సమయంలో వెలుతురు చూడలేక పోవడం వల్ల, శబ్దం వల్ల చికాకు కలుగుతుంది. ఒకసారి తలనొప్పి మొదలైన తర్వాత ఇది చాలా మందికి 4 నుండి 12, 24 గంటల వరకు ఉంటుంది. ఈ తలనొప్పి నిద్రపోవడం వల్ల లేదా మందులు వేసుకోవడం వల్ల తగ్గుతుంది.

### కారణాలు

చాలా సందర్భాలలో తలనొప్పికి కారణాలు తెలియకపోవచ్చు. కొన్ని సార్లు కారణాన్ని గుర్తించడం సాధ్యం కాకపోవచ్చు. కొన్ని కుటుంబాలలో వంశపారంపర్యంగా కూడా తలనొప్పి వచ్చే అవకాశాలున్నాయి.

♦ శరీర కణజాలాలకు తగినంత ఆక్సిజన్ అందకపోవడం. ♦ బ్యాక్టీరియా, ఫంగస్ వంటి సూక్ష్మజీవులకు సంబంధించిన విషపదార్థాలు శరీరంలో అధికంగా ఉండటం. ♦ ముక్కు,చెవి,గొంతు, టాన్సిల్స్ వంటి భాగాల్లో ఇన్‌ఫెక్షన్లు. ♦ టైఫాయిడ్, మలేరియా, క్షయ వల్ల కూడా రావొచ్చు. ♦ యూరిమియాతో నైఫ్రైటిస్, పిత్తాశయ రోగాలు, కామెర్లు, రుమాటిజం, డయాబెటిస్. ♦ జీర్ణాశయంలో ఆమ్లం తక్కువవడం. ♦ గుండె కవాట సమస్యలు. ♦ రక్తంలో అధిక ఆమ్లత లేదా క్షరాత వంటి రక్త సంకోచ సమస్యలు. ♦ నాడీ సంబంధిత షాక్, ఎపిలెప్సీ వంటి మెదడుకు సంబంధించిన వ్యాధులు. ♦ మెదడులో కణితి. మెదడు రక్తనాళాల్లో రక్తస్రావం, థ్రాంబోసిస్, ఎంబాలిజం, ఎన్యూమరిజం వంటి సమస్యలు. ♦ మెదడును చుట్టి ఉండే పొరల శోదం, మెనింజైటిస్ వంటి నాడీ సంబంధ సమస్యలు. ♦ మానసిక ఒత్తిడి, ఉద్రేకం, బాధ, షాక్, విచారం, ఆందోళన వంటి మానసిక సమస్యలు. ♦ నెయ్యి, చాక్‌లెట్స్, మసాల వంటి పదార్థాలు. ♦ రక్తంలో గ్లూకోజు శాతం తగ్గడం లేదా పెరగడం. ♦ హార్మోనుల సమతుల్యతలో అవరోధం కారణంగా మహిళల్లో 75 శాతం తల నొప్పి వచ్చే అవకాశాలున్నట్లు అంచనా. ♦ రుతుస్రావం ముందు లేదా రుతుస్రావం తర్వాత లేదా తరచుగా వచ్చే తలనొప్పులకు ఇదే కారణం కావొచ్చు. ♦ నిద్రలేమి, లేదా అధిక నిద్ర. అధిక శబ్దాలు, అధిక కాంతి, టీవీ, ఘాటైన వాసనలు.

### ఎవరిలో ?

ఇది సాధారణంగా యుక్తవయసు, ప్రౌఢ వయసు వారిలో కనిపిస్తుంది. 20 నుండి 40 సంవత్సరాల వారిలో అధికం. మహిళల్లో ఎక్కువగా ఉంటుంది. మైగ్రేన్‌తో బాధపడే వారిలో చాలా మందికి వంశపారంపర్యంగా వచ్చే అవకాశం ఉంది. సమయానికి భోజనం చేయని వారిలో, వేళకు నిద్రపోని వారిలో ఆల్కహాలు తీసుకునేవారిలో, సిగరెట్లు, పొగతాగేవారిలో ఉంటుంది.

### ప్రభావం చూపే అంశాలు

మైగ్రేన్ ఉన్నవారిలో ఆ తలనొప్పి కొన్ని ప్రత్యేక పరిస్థితులలో ఎక్కువగా కనిపిస్తుంది. నిద్రలేమి, హఠాత్తుగా నిద్రలో నుండి లేవడం, సరైన సమయంలో భోజనం చేయకపోవడం, ఆందోళన, ప్రయాణం చేయడం వంటి కారణాలు ప్రభావం చూపుతాయి. కొందరిలో సెంట్లు, ఘాటైన వాసనలు కూడా ప్రభావం కలిగిస్తాయి. ఆహారపు అలవాట్లు కూడా మైగ్రేన్‌ను కలిగిస్తాయి. చైనీస్ ఫుడ్స్‌లో ఉండే అజినామోటా ఉప్పు ముఖ్యంగా మైగ్రేన్ కలిగిస్తుంది. పన్నీర్, జున్ను, చల్లటి పదార్థాలు, పుల్లటి వస్తువులు మైగ్రేన్ కలగజేస్తాయి.

### మైగ్రేన్ రకాలు

మైగ్రేన్ రెండు రకాలు.

**క్లాసికల్ మైగ్రేన్ :** తలనొప్పి ఒక వైపు మాత్రమే వస్తుంది. వెలుతురు, కళ్ల ముందు ఒకలాంటి చీకటి కదులుతూ పోతుంది. 4 నుండి 24 గంటలు తలనొప్పి ఉంటుంది.

**కాంప్లికేటెడ్ మైగ్రేన్:** చాలా మంది అరుదుగా కనిపించే రకం. ఇందులో తలనొప్పితో పాటు ఒక పార్శ్వ భాగం చచ్చుబడిపోతుంది. చూపు మందగించడం వంటివి ఉంటాయి.

కొంత మంది మహిళల్లో నెలసరి సమయంలో ఈ తలనొప్పి వస్తుంది. దానిని కాటమెనిల్ మైగ్రేన్ అంటారు. కొంత మంది చిన్న పిల్లల్లో కూడా మైగ్రేన్ కనిపిస్తుంది. వారిలో పెద్దవారిలాగా తలనొప్పి ఉండకపోవచ్చు. వారిలో కడుపు నొప్పి, వాంతులవడం, ఆ నొప్పి వచ్చినప్పుడు పిల్లలకు మగతగా ఉంటుంది. దీన్ని అబ్డామినల్ మైగ్రేన్ అంటారు.

### వ్యాధి నిర్ధారణ

మైగ్రేన్ వ్యాధి నిర్ధారణ కోసం ప్రత్యేక పరీక్షలేం లేవు. ఇది మిగతా వ్యాధులను పోలి ఉంటుంది. కాబట్టి వాటిని నిర్ధారించి అవి కావని తేలితే అప్పుడు మైగ్రేన్ అని నిర్ధారిస్తారు. సాధారణంగా తలనొప్పి సైనస్ బస్, కంటి సంబంధ కారణాల ద్వారా వస్తుంది. కాబట్టి మనం ఇఎన్‌టి, కళ్లకు సంబంధించిన పరీక్షలు చేయించుకోవాలి. మొదటిసారి తలనొప్పి వచ్చినప్పుడు సిటి స్కాన్ లేదా ఎంఆర్ఐ వంటి పరీక్షల ద్వారా మిగతా తీవ్రమైన జబ్బులను గుర్తించొచ్చు.

### చికిత్స

మైగ్రేన్ లక్షణాలున్నవారిలో వ్యాధి నిర్ధారణ అయిన తర్వాత చికిత్స రెండు రకాలుగా ఉంటుంది.

అరుదుగా తలనొప్పి వచ్చేవారిలో నొప్పి వచ్చినప్పుడు మాత్రం వాడటానికి మందులున్నాయి. వీటితో నొప్పి తగ్గిపోతుంది. తరచుగా నొప్పి వచ్చే వారిలో నొప్పి తగ్గే మందులతో పాటు నొప్పి తీవ్రత, నొప్పి నివారించే మందులను 2 నుండి 6 నెలలు పూర్తిగా వాడాల్సి ఉంటుంది. ఈ మందులు వయసు, శరీర తత్వం వారి లక్షణాలను బట్టి మారతాయి.

మైగ్రేన్ వ్యాధి ఉన్నవారిలో సాధారణంగా 40 నుండి 50 సంవత్సరాలు వయసు వచ్చేటప్పటికీ చాలా వరకు తగ్గిపోతుంది. ఆ వయసు తర్వాత మందుల అవసరం కూడా తగ్గిపోతుంది. మైగ్రేన్ ఉన్నవారు సమయానికి ఆహారపు అలవాట్లు చేసుకోవడం, ఆందోళన తగ్గించుకోవడం వల్ల ఆ వ్యాధిని నియంత్రణలో ఉంచుకోవచ్చు. తలనొప్పి తగ్గించడానికి పల్లెటూళ్లలో చేసే నాటువైద్యం ప్రక్రియలు జీడి, సున్నం వంటివి వాడటం, కడ్డీతో కాల్చి వాతపెట్టడం, చేయడం సరికాదు.

### నివారణ

జీవనశైలి మార్పులతో మైగ్రేన్‌ను నివారించొచ్చు. వేళకు ఆహారం తీసుకోవడం, వేళకు నిద్రపోవడం, ధూమపానం, మద్యపానం మానడం వంటి చర్యల వల్ల మైగ్రేన్‌ను నివారించే వాలుంది.

# రక్తపోటును తగ్గించే విటమిన్-డి

అధిక రక్తపోటు ఉన్న రోగుల్లో రక్తపోటును తగ్గించడంలో సూచించిన మాత్రల్లాగే విటమిన్-డి సప్లిమెంట్ కూడా సమర్థ వంతంగా పనిచేస్తుంది. విటమిన్-డి లోపంతో అధిక రక్తపోటుకు సంబంధం ఉంది. కానీ ఇప్పటి వరకు విటమిన్ రక్తపోటు స్థాయిలో తేడాలు కలిగిస్తుందని ఎలాంటి శాస్త్రీయ ఆధారం లభించలేదు. లండన్‌లో జరిగిన యూరోపియన్ సొసైటీ ఆఫ్ హైపర్‌టెన్షన్ సమావేశంలో కొత్త అధ్యయనాన్ని ప్రదర్శించారు. శీతాకాలంలో ఐదు నెలలు విటమిన్-డి సప్లిమెంట్ తీసుకోవడం వల్ల ప్రత్యక్ష ప్రయోజనాలుంటాయని తెలిసింది. మనం తీసుకునే ఆహారంలోని విటమిన్-డి కంటే కూడా సూర్యరశ్మి వల్ల వచ్చే సహజ విటమిన్-డి సమర్థవంతమైనది. కానీ ఉత్తర యూరోపియన్ దేశాల్లో ఒకటైన బ్రిటన్‌లో అతినీలలోహిత కిరణాల ప్రసరణ ఏడాదిలో 7 నెలలు మాత్రమే ఉంటుంది. శరీరానికి సరఫరా అయ్యే విటమిన్-డి సుమారు 90 శాతం సూర్యరశ్మి నుంచే వస్తుంది. డెన్మార్క్‌లోని హోల్బెబ్రొ ఆసుపత్రికి వచ్చే రోగులను పరీక్షించారు. ఇది 56 ఉత్తర అంక్షాంక్షాల్లో ఉంది. గ్లాస్గొ, మాస్కో కూడా ఇదే అంక్షాంక్షాల్లో ఉన్నాయి. 112 మంది రోగుల్లో విటమిన్-డి స్థాయిని లెక్కించారు. వీరికి 20 వారాలపాటు విటమిన్-డి లేదా ఉత్తుత్తి మందు ఇచ్చారు. అధ్యయనం మొదట్లో 112 మందిలో 92 మందిలో విటమిన్-డి తక్కువ స్థాయిలో ఉంది. విటమిన్-డి సప్లిమెంట్‌ను 75 మైక్రోగ్రామ్ తీసుకున్న రోగుల్లో గుండె వద్ద లెక్కించే 'కేంద్ర గుండెకాయ రక్తపోటు' గణనీయంగా తగ్గింది. 'బహుశా మెజారిటీ యూరోపియన్లలో విటమిన్-డి లోపం ఉండొచ్చు. వీరిలో చాలా మందికి అధిక రక్తపోటు ఉండొచ్చు' అని అధ్యయనానికి నేతృత్వం వహించిన డాక్టర్ థామస్ లార్సెన్ తెలిపారు. సరిపోనంత విటమిన్-డి లేని అధిక రక్తపోటు రోగులు విటమిన్-డి సప్లిమెంట్ తీసుకోవడం వల్ల ప్రయోజనం పొందుతారని మా ఫలితాలు సూచిస్తున్నాయని వెల్లడించారు. విటమిన్-డి సప్లిమెంట్ అధిక రక్తపోటును నయం చేస్తుందని కాదు, కానీ తగ్గంచడంలో ముఖ్యంగా శీతాకాలంలో సహకరిస్తుంది.

# కిడ్నీలో రాళ్లు- జన్యుపరమైన కారణాలు

ఇతరుల కన్నా కొంత మందిలోనే మూత్రపిండాల్లో రాళ్లు ఎందుకు ఏర్పడతాయనేది మిస్టరీగా ఉండేది. ఇప్పుడీ మిస్టరీ వీడింది. సెయింట్ లూయిస్‌లోని వాషింగ్టన్ యూనివర్శిటీ ఆఫ్ మెడిసిన్‌కు చెందిన శాస్త్రవేత్తలు దీన్ని ఆవిష్కరించారు. ఫలితంగా మూత్రపిండాల్లోని రాళ్లతో బాధపడే రోగుల చికిత్సకు సమర్థవంతమైన మందులు, చికిత్స విధానాలను, నిర్ధారణ పరీక్షను కనుక్కోవడానికి మార్గం సుగమం అయ్యింది. దీని కోసం ఎలుకపై పరిశోధన చేశారు. ఎందుకంటే మనుషుల్లోని మూత్రపిండాల పనితీరు, ఎలుకల్లోని మూత్రపిండాల పనితీరు ఒకే విధంగా ఉంటాయి కాబట్టి. చాలా వరకు అధిక మూత్రం కేంద్రీకృతం అవడం వల్ల మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడతాయి. రాళ్లు ఏర్పడటానికి ఆహార శైలి కూడా తోడ్పడుతుంది. సరిపడా నీళ్లు తాగకపోవడం, ఎక్కువగా ఉప్పు తీసుకోవడం వల్ల రాళ్లు ఏర్పడతాయి. కానీ, పాక్షికంగా జన్యువుల వల్ల కూడా ఇవి ఏర్పడే అవకాశాలున్నాయి. జన్యువులోని సాధారణ వైవిధ్యం ఉన్న జన్యువు 'క్లడిన్-14'. దీని వల్ల గణనీయంగా మూత్రపిండాల్లో 65 శాతం రాళ్లు ఏర్పడే ప్రమాదం పెరిగే అవకాశముందని ఇటీవల వెల్లడైంది. 'జన్యువులోని సవరణల క్రియాశీలత రాళ్లు అభివృద్ధిచెందడంలో ఎలాంటి ప్రభావం చూపిస్తుందనే విషయాన్ని కొత్త అధ్యయనం చూపించింది' అని అసిస్టెంట్ ప్రొఫెసర్ జియాంగ్‌హూ హో తెలిపారు. కణాల్లోని గట్టి జంక్షన్లుగా పిలిచే ద్వారాల్లోకి కాల్షియం ప్రవేశించకుండా క్లడిన్-14 అడ్డుకుంటాయి. ఈ ద్వారం మూత్రపిండాన్ని, మూత్రం నుంచి రక్తాన్ని వేరుచేస్తుంది. రక్తప్రసరణలోకి తిరిగి వెళ్లకుండా అదనపు కాల్షియం మూత్రంలోకి వెళ్తుంది. మూత్రంలో పేరుకుపోయిన కాల్షియం మూత్రపిండాలు లేదా మూత్రాశయంలో రాళ్లల్లాగ మారతాయి. మూత్రాశయంలో, మూత్రాశయంలోని మార్గంలో రాళ్లు ఇరుకున్నప్పుడు తీవ్ర నొప్పి కలుగుతుంది. అంతేకాక మూత్రప్రవాహాన్ని కూడా రాళ్లు అడ్డుకుంటాయి. 'క్లడిన్-14 జన్యువైవిధ్యం జన్యువు క్రియాశీలత నియంత్రణను కోల్పోతుంది. ఫలితంగా మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడే ప్రమాదం పెరుగుతుంది' అని హో వెల్లడించారు.